# శ్రీలంకతో 'మిత్ర శక్తి 21' ఉమ్మడి విన్యాసాలలో పాల్గొనేందుకు బయలుదేరిన భారత బృందం

న్యూఢిల్లీ, అక్టోబర్ 4:భారత, శ్రీలంక ద్వైపాక్షిక ఉమ్మడి సైనిక విన్యాసం 'మిత్ర శక్తి 21' ఎనిమిదో ఎడిషన్‌ను అక్టోబర్ 4 నుండి 15 వరకు.. శ్రీలంకలోని అంపారాలో గల పోరాట శిక్షణా పాఠశాలలో నిర్వహించనున్నారు. అన్ని ఆయుధాలు పతాలాలకు చెందిన 120 మంది భారత సైన్యంతో కూడిన బృందం శ్రీలంక సైన్యం యొక్క బెటాలియన్‌తో పాటు విన్యాసంలో పాల్గొంటాయి. రెండు దేశాల సైన్యాల మధ్య సన్నిహిత సంబంధాలను ప్రోత్సహించడం, ఇంటర్–ఆపరేబిలిటీని మెరుగుపరచడం, తిరుగుబాటు మరియు కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్లలో ఉత్తమ పద్ధతులను పంచుకోవడం ఈ విన్యాసాల యొక్క ముఖ్య ధ్యేయం. ఈ విన్యాసం అంతర్జాతీయ వ్యతిరేక తిరుగుబాటు, తీవ్రవాద వ్యతిరేక వాతావరణంలో ఉప యూనిట్ స్థాయిలో వ్యూహాత్మక స్థాయి కార్యకలాపాలను కలిగి ఉంటుంది.

దక్షిణాసియా దేశాల మధ్య సంబంధాన్ని మరింతగా బలోపేతం చేయడానికి గాను ఈ విన్యాసాలు ఎంతగానో దోహదం చేస్తాయి. క్షేత్రస్థాయిలో కలిసి పని చేయడానికి.. సినర్జీని తీసుకురావడానికి మరియు సహకారాన్ని పెంపొందించేందుకు రెండు దేశాల సైన్యాల మధ్య ఇది ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. 'మిత్ర శక్తి' ఏడవ ఎడిషన్‌ను 2019లో భారత్‌లోని పూణే మహారాష్ట్రలో నిర్వహించారు.

# అహ్మదాబాదులో సోదాలు నిర్వహించిన ఆదాయపు పన్ను శాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 4:ఒక రియల్ ఎస్టేట్ డెవలపర్ గ్రూపు, దానికి సంబంధించిన బ్రోకర్లపై ఆదాయపు పన్ను శాఖ సెర్చ్ అండ్ సీజర్ (సోదాలు ఉ స్వాధీనం) ఆపరేషన్ ను 28.09.2021న నిర్వహించింది. మొత్తం 22 ఆవాస, వాణిజ్య ఆవరణలపై ఈ ఆపరేషన్ జరిగింది.

రియల్ ఎస్టేట్ డెవలపర్ గ్రూపుకు సంబంధించి పెద్ద సంఖ్యలో నేరారోపణ చేసే పత్రాలు, విడి పత్రాలు, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పలు ఆర్థిక సంవత్సరాలలో ఈ గ్రూపు జరిపిన లెక్కల్లోకి రాని లావాదేవీలకు సంబంధించి వివరణాత్మక రికార్డులను ఈ ఆధారాలు కలిగి ఉన్నాయి. ఇప్పటి వరకూ లెక్కల్లోకి రాని రూ. 200 కోట్లకుపైగా భూమి పై పెట్టిన పెట్టుబడులను చూపే పత్రాలు, అలాగే రూ. 100 కోట్లకు పై భూమి అమ్మకాలకు సంబంధించిన లెక్కల్లోకి రాని నగదు రసీదులను ఇప్పటివరకూ స్వాధీనం చేసుకున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా కొనుగోలు చేసి, బినామీ వ్యక్తుల పేర్లతో నమోదు చేసిన ఆస్తులకు సంబంధించిన అసలు పత్రాలను కూడా కనుగొన్నారు.

ఇక బ్రోకర్ విషయంలో, ఆ వ్యక్తి ద్వారా కొనుగోలు చేసి, అమ్మిన భూమికి సంబంధించి లావాదేవీలకు సంబంధించి నగదు రూపంలో చెల్లింపులు, చెక్కులకు సంబంధించి వివరాలను వెల్లడించే పత్రాలను కనుగొన్నారు. ఈ భూమి ఒప్పందాలలో రూ. 230 కోట్లకు పైగా నగదు లావాదేవీలు జరిగినట్టు చూపే పత్రాలను ఇప్పివరకు కనుగొని, స్వాధీనం చేసుకోవడం జరిగింది.

రియల్ ఎస్టేట్ గ్రూపుకు సంబంధించి రూ. 200 కోట్లకు పైగగా లెక్కల్లోకి రాని ఆదాయన్ని, బ్రోకర్ల వద్ద నమోదు చేసిన పార్టీలకు సంబంధించి రూ. 200 కోట్లకు పైగా లెక్కల్లోకి రాని ఆదాయాన్ని ఈ పత్రాలు వెల్లడిస్తున్నాయి. మొత్తం మీద, ఈ సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్ ఫలితంగా రూ. 500 కోట్లకు పైగా లెక్కల్లోకి రాని లావాదేవీలను కనుగొనడం జరిగింది.

ఈ సందర్భంగా 24 లాకర్లను కనుగొని, వాటిని స్తంభింపచేయడం జరిగింది. దాదాపు రూ. 1 కోటి రూపాయల నగదును, రూ. 98 లక్షలు విలువ చేసే ఆభరణాలను ఇప్పటి వరకూ స్వాధీనం చేసుకున్నారు.

సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్లు ఇంకా కొనసాగుతున్నాయి, తదుపరి దర్యాప్తు పురోగతిలో ఉంది.

# దేశవ్యాప్తంగా 122 నగరాల్లో 166 స్టాండ్ ఎలోన్ ఆధార్ నమోదు & అప్‌డేట్

న్యూఢిల్లీ, అక్టోబర్ 4:యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఎఐ) దేశవ్యాప్తంగా 122 నగరాల్లో 166 స్టాండ్ ఎలోన్ ఆధార్ నమోదు ఉఅప్‌డేట్ కేంద్రాలను ప్రారంభించే ప్రణాళికలో భాగంగా 55 ఆధార్ సేవా కేంద్రాలను (ఎఎస్‌కె) ప్రారంభించింది. ఇవి బ్యాంకులు, పోస్టాఫీసులు మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సుమారు 52,000 ఆధార్ నమోదు కేంద్రాలకు అదనంగా ఉన్నాయి.

వారంలోని అన్ని రోజులలో పనిచేసే ఈ ఎఎస్‌కెలు ఇప్పటివరకు దివ్యాంగులతో సహా 70 లక్షలకు పైగా నివాసితులకు సేవలు అందించాయి.

మోడల్–ఎ ఎఎస్‌కెల్లో రోజుకు 1,000 నమోదులు మరియు అప్‌డేట్ అభ్యర్థనలు, మోడల్–బి ఎఎస్‌కెల్లో రోజుకు 500 నమోదులు మరియు అప్‌డేట్ అభ్యర్థనలు మరియు మోడల్–సి ఎఎస్‌కెల్లో రోజుకు 250 నమోదులు మరియు అప్‌డేట్ అభ్యర్థనలను నిర్వహించడానికి ఈ కేంద్రాలకు సామర్థ్యం ఉంది. ఈ ఎఎస్‌కెలు ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:30 వరకు పనిచేస్తాయి. అవి ప్రభుత్వ సెలవు దినాలలో మాత్రమే మూసివేయబడతాయి. ఆధార్ నమోదు ఉచితం అయితే డెమోగ్రాఫిక్ అప్‌డేట్‌లకు రూ. 50

నామమాత్రపు ఛార్జీ మరియు డెమోగ్రాఫిక్ అప్‌డేట్‌లతో లేదా లేకుండా బయోమెట్రిక్ అప్‌డేట్‌ల కోసం రూ .100/– చెల్లించాలి.

# టీఆర్ఎస్ పార్టీలోకి క్యూ కట్టిన యువత..



కమలాపూర్, అక్టోబర్ 4:: టీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరేందుకు యువత క్యూ కట్టారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో గులాబీ పార్టీలోకి వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్..పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్‌యాదవ్ గెలుపు కోసం కార్యకర్తలు కృషిచేయాలని సుమన్ పిలుపునిచ్చారు.

# సఫాయి మిత్రలను సత్కరించిన హర్దీప్ సింగ్ పూరి

న్యూఢిల్లీ, అక్టోబర్ 4:కేంద్ర గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాలు ఉ పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి ఈరోజు న్యూ ఢిల్లీలోని సెంట్రల్ పార్క్ వద్ద సఫాయ్ మిత్రాస్ మరియు ఫ్రంట్‌లైన్ కార్మికులను సన్మానించారు. ఆయనతో పాటు గృహ మరియు పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కౌశల్ కిశోర్, విదేశీ వ్యవహారాలు మరియు సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి శ్రీ మీనాకాశి లేఖి, గృహ మరియు పట్టణ వ్యవహారాల కార్యదర్శి శ్రీ దుర్గా శంకర్ మిశ్రా, ఛైర్‌పర్సన్, ఎన్‌డిఎంసి శ్రీ ధర్మేంద్ర మరియు వైస్ ఛైర్‌పర్సన్,ఎన్‌డిఎంసి శ్రీ సతీష్ ఉపాధ్యాయలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ పూరి మాట్లాడుతూ " మహాత్మా గాంధీ పరిశుభ్రతకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చారని, మరియు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని మరియు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని 1916 లోనే పౌరులకు పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జాతిపిత సంకల్పానికి ఒక నిర్దిష్ట రూపాన్ని అందించారు మరియు 7 సంవత్సరాల క్రితం స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌పిఎం) ని ప్రారంభించారు. ఈ మిషన్ భౌతిక మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలను సృష్టించడమే కాకుండా ప్రజలలో అవగాహన కల్పించడంలో మరియు ప్రజల ఉద్యమంగా మార్చడంలో విజయవంతమైంది.

మన పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి సఫాయ్ మిత్రులు మరియు ఫ్రంట్‌లైన్ కార్మికులు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని, ముఖ్యంగా కోవిడ్ కాలంలో, ఎస్‌బిఎంవిజయం వారికి పెద్ద మొత్తంలో రుణపడి ఉంటుందని" శ్రీ పూరి అన్నారు. ఎస్‌బిఎం విజయానికి విశ్వసనీయత ఉందని, దాని కొలత మరియు ధృవీకరణ థర్డ్ పార్టీ ద్వారా జరుగుతుందని ఆయన అన్నారు. 2019 నాటికి దేశమంతా బహిరంగ మల విసర్జన రహిత దేశంగా మారిందని, నిన్న ప్రధాని ప్రారంభించిన ఎస్‌బిఎం–2.0, వచ్చే ఐదేళ్లలో దేశాన్ని చెత్త రహితంగా మార్చాలని ఆకాంక్షిస్తున్నట్లు శ్రీ పూరి చెప్పారు. అమృత్ –2.0 గురించి మాట్లాడుతూ ఇది నగరాలను 'ఆత్మనిర్భర్' మరియు 'వాటర్ సెక్యూరిటీ' చేయడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు.

రాబోయే రెండు రోజుల్లో, దేశవ్యాప్తంగా 15 లక్షల మంది సఫాయి మిత్రులు మరియు స్వచ్ఛత వారియర్స్ అర్బన్ స్థానిక సంస్థలచే సత్కరించబడతారని, వెబ్ పోర్టల్ ద్వారా అది రికార్డ్ చేయబడుతుందని మంత్రి చెప్పారు. దేశాన్ని పరిశుభ్రంగా మార్చడంలో వారి ప్రధాన పాత్ర మరియు సహకారాన్ని గుర్తించడానికి ఇది ఒక మార్గం అని ఆయన అన్నారు.

గౌరవనీయులైన ప్రధాన మంత్రి నాయకత్వం మరియు చొరవ ఎస్‌బిఎం విజయానికి కీలకమైనవని శ్రీ కౌశల్ కిషోర్ అన్నారు. మిషన్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల అలవాటులో పరిశుభ్రత భాగమైందని ఆయన అన్నారు. తద్వారా వ్యాధులు వ్యాప్తి తగ్గడంతో పాటు మెరుగైన ఆరోగ్యం మరియు మెరుగైన జీవితానికి దారితీసింది. మద్యపానం లేదా మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండటం ద్వారా పౌరులు తమ పరిసరాలను శుభ్రపరచడమే కాకుండా వారి అంతర్గత స్వచ్ఛతపై దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

మన పరిసరాలలో పెద్ద మార్పును తీసుకురావడంలో సఫాయ్ మిత్రాస్ యొక్క ముఖ్యమైన పాత్రపై శ్రీమతి లేఖి నొక్కిచెప్పారు.సఫాయి మిత్రుల సహకారానికి శ్రీ మిశ్రా కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్ సమయంలో ఎంఓహెచ్‌యుఎ ద్వారా కొత్త ప్రోటోకాల్‌లు జారీ చేయబడ్డాయని, పరిశుభ్రతతో పాటు కార్మికుల భద్రతకు భరోసా ఇచ్చామని ఆయన చెప్పారు. కోవిడ్ –19 సమయంలో వారి సహకారం లేకుండా, స్వచ్ఛత కార్యకలాపాలు పూర్తి వేగంతో చేపట్టకపోతే పరిస్థితి దారుణంగా ఉండేదని ఆయన అన్నారు. ఇప్పుడు మ్యాన్‌హోల్స్ మెషిన్ హోల్స్‌గా మారాయని, శుభ్రం చేయడానికి మురుగు కాలువలోకి దిగే సందర్భాలు అరుదుగా మారుతున్నాయని, ఒకవేళ ఎవరైనా చేయాల్సి వచ్చినప్పటికీ, అది పూర్తి రక్షణ గేర్‌తో మరియు ప్రోటోకాల్ ప్రకారం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా, శ్రీ పూరి అక్కడ ఉన్న వారందరితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ కూడా చేశారు.

# 2021చేసిన సవరణలను అమలు చేసేందుకు నిబంధనలను నోటిపై చేసిన సిబిడిటి

న్యూఢిల్లీ, అక్టోబర్ 4:విత్త చట్టం 2012 ద్వారా ఆదాయపు పన్నుచట్టంలోని సెక్షన్ 9లో చేసిన సవరణ ఆధారంగా, భారతీయ ఆస్తులను విదేశాలకు పరోక్షంగా బదిలీ చేస్తే, ఆ లావాదేవీ 28మే, 2012కు (విత్త బిల్లు, 2012పై రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసిన తేదీ) ముందు జరిగి ఉంటే , దానికి సంబంధించి ఎటువంటి పన్ను డిమాండ్‌ను భవిష్యత్తులో లేవనెత్తకుండా ఉండేందుకు పన్నుల నిబంధనల(సవరణ) చట్టం, 2021(2021 చట్టం) ఇంటర్ ఆలియా ఆదాయపు పన్ను చట్టం, 1961లో సవరణలు చేసింది.

అంతేకాకుండా, 28 మే, 2012కు ముందు విదేశాలకు భారతీయ ఆస్తుల పరోక్ష బదిలీ కి సంబంధించి లేవనెత్తిన డిమాండ్ (విత్త చట్టం 2012లోని సెక్షన్ 119 కింద డిమాండ్ ధృవీకరణ సహా)ను ఉపసంహరణ లేక పెండింగ్‌లో ఉన్న వివాదాన్ని ఉపసంహరించుకుంటామన్న హామీ ఇవ్వడం, పొందుపరిచిన ఇతర షరతులు సహా వ్యయం, నష్టపరిహారం, వడ్డీ తదితర క్లెయిములను దాఖలు చేయమని హామీ ఇచ్చినప్పుడు కేసును రద్దు చేసేందుకు 2021 చట్టం అవకాశం ఇస్తుంది. షరతులను నెరవేర్చిన తర్వాత కేసులకు సంబంధించి చెల్లించిన / సేకరించిన మొత్తాలను ఎటువంటి వడ్డీ లేకుండా వాపసు చేయడం జరుగుతుంది.

ఆదాపు పన్ను నిబంధనలు, 1962ను సవరించేందుకు రూపొందించిన ముసాయిదా నిబంధనలు పైన పేర్కొన్న నిర్దేశిత షరతులను సూచిస్తూ, పెండింగ్ లిటిగేషన్‌ను ఉపసంహరించుకునేందుకు ఏ విధంగా, ఏ రకంగా ఎటువంటి వ్యయం, నష్టపరిహారం, వడ్డీ తదితరాలను కోరమనే హామీని ఇవ్వాలనే రీతిపై అందరు భాగస్వాముల నుంచి 4 సెప్టెంబర్, 2021 నాఇ సూచనలను, వ్యాఖ్యాలను అందించవలసిందిగా 28 ఆగస్టు, 2021 లో బహిరంగంగా కోరడం జరిగింది.

వాటాదారుల వ్యాఖ్యలను పరిశీలించి, పరీక్షించిన తర్వాత, అందులో వచ్చిన అనేక సూచనలను పొందుపరుస్తూ, 2021 చట్టం అమలుకు నిబంధనలను 1 అక్టోబర్, 2021న అధికారిక గెజె?ట్‌లో నోటిఫికేషన్ నెం. జిఎస్ ఆర్ 713(ఇ) ను జారీ చేయడం జరిగింది. తదనంతరం దిగువన పేర్కొన్న నిబంధనలను ఆదాయపు పన్నుల చట్టం నిబంధనలు, 1962లో పొందుపరచడం జరిగింది:

రూల్ 11 యుఇ – 2021 చట్టం కింద పరిహారాన్ని పొందేందుకు అర్హతను పొందేందుకు నిర్దేశిత షరతులను సూచించే నిబంధన

రూల్ 11 యుఎఫ్ – ఎటువంటి వ్యయాన్ని, నష్టపరిహారాన్ని, తదితరాలను కోరకుండా పెండింగులో ఉన్న కేసులను ఉపసంహరించుకునేందుకు హామీ ఇచ్చే తీరును, రీతిని సూచించే నిబంధన.

పైన పేర్కొన్న నిబంధనలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను www.incometaxindia.gov.in లోకి లాగిన్ అవడం ద్వారా పొందవచ్చు.

# 50,000 స్వయం సహాయక బృందాల సభ్యులను బిజినెస్ కరస్పాండెంట్‌లుగా గుర్తించి అంకితం చేసిన డివై - ఎన్ ఆర్ ఎల్ ఎం

ఆజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా 50,000 మహిళా ఎస్.హెచ్.జి సభ్యులను 2021 సెప్టెంబర్ 24 నుంచి సెప్టెంబర్ 30 మధ్య బిసి సఖిలుగా దేశానికి అంకితం చేయడం జరిగింది. ఈ బిజినెస్ కరస్పాండెంట్‌లు ప్రతి గ్రామ పంచాయితీలలో ఇంటింటి సేవలు అందిస్తారు.ఈ చొరవను ఒక జిపి ఒక బిసి సఖి మిషన్ అంటారు. 2023–24 చివరి నాటికి గ్రామీణ ప్రాంతాలలో కనీసం ఒక బిసి సఖిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం జరిగింది. 50,000 కు పైగా స్వయం సహాయక గ్రూపు మహిళలకు శిక్షణ ఇచ్చి వారిని బిసి సఖిగా గుర్తించడం జరిగింది. వీరు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఇంటివద్దకే సేవలు అందుబాటులోకి తెస్తున్నారు.

దీన్ దయాళ్ అంత్యోదయ యోజన–నేషనల్ రూరల్ లైవ్‌లీ హుడ్స్ మిషన్ (డివైై– ఎన్ ఆర్ ఎల్ ఎం) అనేది కేంద్ర గ్రామీణాభివృద్ధి ప్రారంభించబడిన నూతన కార్యక్రమం. దీని కింద స్వయం సహాయక బృందాల మహిళలను (బిసి) గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలు అందించేందుకు బిజినెస్ కరస్పాండెంట్‌లుగా వ్యవహరింప చేసే ప్రక్రియ. స్వయం సహాయక బృందాలు వారి సభ్యుల ద్వారా నగదు రహిత డిజిటల్ లావాదేవీలను పెంపొందింప చేసేందుకు , రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్‌లు ( ఎస్.ఆర్.ఎల్.ఎంలు ) స్వయం సహాయక బృందాల సభ్యులను బిజినెస్ కరస్పాండెంట్‌లుగా రాష్ట్రంలోని వివిధ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులతో(ఆర్.ఆర్.బిలు) సమన్వయం చేసుకోవలసిందిగా సూచించిందం జరిగింది.

స్వయం సహాయక బృందాల మహిళలకు గ్రామీణ స్వయం సహాయక శిక్షణ సంస్థ ( ఆర్ ఎస్ ఇ టి ఐ) లో వారం రోజుల శిక్షణ ఇవ్వడం జరిగింది. దీనిని ఆయా జిల్లాల లీడ్ బ్యాంకులు ఏర్పాటు చేశాయి. వారు ఇందుకు సంబంధించిన సర్టిఫికేట్ పొందడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ( ఐఐబిఎఫ్) ముంబాయి వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఆన్‌లైన్ పరీక్ష పాస్ కావలసి ఉంటుంది. రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం ప్రతి బిజినెస్ కరస్పాండెంట్ కూడా ఐఐబిఎఫ్ సర్టిఫికెట్ పొందవలసి ఉంది.

గ్రామీణ ప్రాంతాలలో ఈ పరీక్షకు హాజరైన 96 శాతం మహిళా స్వయం సహాయక బృంద సభ్యులు ఈ పరీక్ష పాసయ్యారు. 54,000 మంది మహిళా స్వయం సహాయ బృంద సభ్యులు ఐఐబిఎఫ్ సర్టిఫికేట్ పొంది బిజినెస్ కరస్పాండెంట్‌లుగా సర్టిఫికేట్ పొందారు. ఈ శిక్షణ లు, ఐఐబిఎఫ్ సర్టిఫికేషన్ ఖర్చును కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ భరించింది.

డివైై– ఎన్.ఆర్.ఎల్.ఎం, సిఎస్‌సి ఈ గవర్నెన్స్ ఇండియా లిమిటెడ్ ( భారత ప్రభుత్వానికి చెందిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేట్) గా ఉంది. ఇది గ్రామీణ ప్రాంతాలలో మౌలిక బ్యాంకింగ్ సేవలు అందించేందుకు డిజి పే సఖి గా స్వయం సహాయక బృందాల సభ్యులను నియోగించడానికి ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహనా ఒప్పందం కింద సిఎస్‌సి – ఇ గవర్నెన్స్ ఇండియా లిమిటెడ్ ఒక ఫింగర్ ప్రింట్ ఉపకరణాన్ని ఎస్.హెచ్.జి సభ్యులకు మౌలిక బ్యాంకింగ్ సేవలను డిజి పే అప్లికేషన్ ద్వారా వారి వారి మొబైల్ హ్యాండ్ సెట్‌లో ప్రారంభించడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఫింగర్ ప్రింట్ ఉపకరణం ఖర్చును కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ భరిస్తుంది. డిజిపే సఖి గా ఉన్న వారు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ చెల్లింపు సదుపాయాన్ని కూడా కల్పిస్తారు.అలాగే ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద ఇతర సబ్సిడీలను గ్రామీణ ప్రజానీకానికి వారి ఇంటి వద్ద అందజేసే సదుపాయం కూడా ఉంది.

అన్ని ఎస్.ఆర్.ఎల్ ఎం లు జిల్లా స్థాయి కార్యక్రమాలను నిర్వహించాయి. ఇవి జన్ భాగిదారికి పూచీ పడుతున్నాయి. ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొనే బ్యాంకులు, సిఎస్‌సి ప్రతినిధులు, మహిళా స్వయం సహాయక బృంద సభ్యులు, జిల్లాకు చెందిన ఇతర కీలక బాధ్యులు 50 వేల మంది స్వయం సహాయక బృంద సభ్యులు బిజినెస్ కరస్పాండెంట్‌లుగా దేశానికి అంకితం చేయడానికి అవసరమైన కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు.

# విద్యుత్ ప్రసారాల నెట్‌వర్క్‌ను సులభతరం చేయనున్న కొత్త నియమావళి

న్యూఢిల్లీ, అక్టోబర్ 4:'విద్యుత్ (ప్రసారాల వ్యవస్థ ప్రణాళిక, అభివృద్ధి, అంతర్రాష్ట్ర ప్రసారాల రుసుముల పునరుద్ధరణ) నిబంధనలు 2021'ను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రసారాల వ్యవస్థ ప్రణాళికను మరింత సమర్థవంతంగా మార్చడానికి, దేశవ్యాప్తంగా విద్యుత్ రంగ యుటిలిటీలకు విద్యుత్ ప్రసారాల నెట్‌వర్క్‌ను సులభంగా పొందేలా కొత్త నియమావళి మార్గం సుగమం చేస్తుంది.

ప్రస్తుతం, ఉత్పాదక సంస్థలు తమ పంపిణీ ఒప్పందాల ఆధారంగా దీర్ఘకాలిక ప్రాప్యత (ఎల్‌టీఏ) కోసం దరఖాస్తు చేసుకుంటాయి. అదే సమయంలో, లాభాల ఆధారంగా మధ్యకాలిక, స్వల్పకాలిక ప్రసారాల ప్రాప్యత ఉంటుంది. ఎల్‌టీఏ దరఖాస్తు ఆధారంగా, అదనపు ప్రసారాల సామర్థ్యం జోడిస్తారు. పునరుత్పాదక విద్యుత్‌పై పెరుగుతున్న ఆసక్తి, మార్కెట్ కార్యకలాపాల అభివృద్ధి అనేక రంగాల అభివృద్ధి కోసం, ఎల్‌టీఏ ఆధారంగా ప్రస్తుతమున్న ప్రసార ప్రణాళిక విధానాలను సమీక్షించాల్సిన అవసరం ఉంది.

అంతర్రాష్ట్ర ప్రసారాల వ్యవస్థలో 'జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్' (జీఎన్ఏ)గా పిలిచే ప్రసారాల వ్యవస్థ ప్రాప్యతను కొత్త నియమాలు బలపరుస్తాయి. రాష్ట్రాలకు, ఉత్పత్తి కేంద్రాలకు అవసరాలకు అనుగుణంగా ప్రసార సామర్థ్యాన్ని పొందడానికి, నిలబెట్టుకోవడానికి, పంపిణీ చేయడానికి సమర్థతను కొత్త నియమావళి అందిస్తుంది. కాబట్టి, ప్రసార ప్రణాళిక ప్రక్రియతోపాటు, వ్యయాల్లోనూ హేతుబద్ధత, బాధ్యత, న్యాయాన్ని ఈ నియమాలు తీసుకొస్తాయి. కొత్తగా వచ్చిన పెద్ద మార్పు ఏమిటంటే, విద్యుత్ ప్లాంట్లు వాటి లక్షిత లబ్ధిదారులను పేర్కొనాల్సిన అవసరం లేదు. రాష్ట్ర విద్యుత్ పంపిణీ, ప్రసార సంస్థలు వాటి ప్రసార అవసరాలను నిర్ణయించుకోవడానికి, తీర్చుకోవడానికి ఈ నియమాలు అధికారం ఇస్తాయి. అలాగే, స్వల్పకాలిక, మధ్యకాలిక ఒప్పందాల ద్వారా రాష్ట్రాలు విద్యుత్ కొనుగోలు చేయగలవు, కొనుగోలు ఖర్చులను సమర్థవంతంగా మార్చుకోగలవు.

జీఎన్ఏ మాత్రమేగాక, ప్రసార ప్రణాళిక ప్రక్రియలో పాల్గొనే వివిధ ఏజెన్సీల స్పష్టమైన బాధ్యతలను కూడా కొత్త నియమావళి నిర్ణయించింది. 'కేంద్ర విద్యుత్ సాధికార సంస్థ', రాబోయే ఐదేళ్ల స్వల్పకాలిక ప్రణాళికను ప్రతి ఏటా రూపొందిస్తుంది. అంతేకాదు, రాబోయే పదేళ్ల దృక్పథ ప్రణాళికను సంవత్సరం విడిచి సంవత్సరం సిద్ధం చేస్తుంది. 'కేంద్ర ప్రసారాల విభాగం', రాబోయే ఐదేళ్ల అంతర్రాష్ట్ర ప్రసారాల వ్యవస్థ కోసం కార్యాచరణ ప్రణాళికను ఏటా సిద్ధం చేస్తుంది. దేశవ్యాప్తంగా ఉత్పత్తి, గిరాకీలోని మార్పులను ఆధారంగా ఈ ప్రణాళికను రూపొందిస్తుంది. ప్రస్తుతమున్న ఎల్‌టీఏ 'జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్'గా ఎలా మారుతుందో ఈ నియమాలు వివరించాయి. ప్రసారల నెట్‌వర్క్ వినియోగదారుల నుంచి జీఎన్ఏ ఛార్జీల వసూలును వివరించడంతోపాటు, అంతర్రాష్ట్ర ప్రసారాల రుసుముల బిల్లింగ్, సేకరణ, పంపిణీ బాధ్యతను కేంద్ర ప్రసారాల విభాగానికి నూతన నియమావళి అప్పగిస్తుంది.

రాష్ట్రాలు, ఉత్పత్తి సంస్థలు ప్రసార సామర్థ్యాన్ని విక్రయించడానికి, పంచుకోవడానికి లేదా కొనుగోలు చేయడానికి మొట్టమొదటిసారి నియమాలు అనుమతించాయి. అనుమతించిన జీఎన్ఏ సామర్థ్యం కంటే ఎక్కువ స్వీకరణ లేదా పంపిణీపై, వర్తించే ధర కంటే కనీసం 25% అధికంగా వసూలు చేయాలని నియమాలు నిర్దేశించాయి. జీఎన్ఏ సామర్థ్యాన్ని తక్కువగా ప్రకటించకుండా ఇది నియంత్రిస్తుంది. అంతర్రాష్ట్ర ప్రసారాల వ్యవస్థలో జీఎన్ఏపై వివరణాత్మక నిబంధనలు తీసుకురావడానికి కేంద్ర విద్యుత్ నియంత్రణ సంస్థ (సీఈఆర్‌సీ)కి అధికారం వచ్చింది.

ప్రసార వ్యవస్థలో పెట్టుబడుల ప్రణాళిక, అభివృద్ధి, పునరుద్ధరణ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ నియమావళిని తీసుకువచ్చింది. ఉత్పత్తి, ప్రసారాల రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడమే ఈ నియమావళి లక్ష్యం. దేశంలో బలమైన మార్కెట్లను అభివృద్ధి చేయడానికి ఇది వీలు కల్పిస్తుంది.

ఉత్పత్తి, గిరాకీని అనుసంధానించే విద్యుత్ రంగ విలువ గొలుసులో ప్రసారాల వ్యవస్థ ఒక కీలకమైన అనుసంధానం. ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి, ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వ్యవస్థ సమగ్రతను నిర్ధారించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. "ప్రసార వ్యవస్థ అందుబాటులో లేకపోవడం వివిధ ప్రాంతాల అభివృద్ధి ఆగిపోకుండా విద్యుత్ ప్రసార ప్రణాళిక రూపకల్పన జరగాలి. సాధ్యమైనంత వరకు, ఉత్పత్తి వృద్ధి, భారంతో సరిపోలేలా ప్రసార వ్యవస్థను ప్రణాళికాబద్ధంగా రూపొందించాలి. వ్యర్థ పెట్టుబడి లేనివిధంగా జాగ్రత్త పడాలి" అన్న సూత్రాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నియమాలు బలపరుస్తున్నాయి.

గతంలో తీసుకొచ్చిన సంస్కరణలకు కొనసాగింపుగా, కేంద్ర విద్యుత్ మంత్రి శ్రీ ఆర్‌కె సింగ్ ఆదేశాలతోనూ; ప్రసారాల వేలంలో పారదర్శకత, సమర్థతను అందించడానికి, ప్రసార ప్రాజెక్టుల లాక్–ఇన్ వ్యవధిని తగ్గించడానికి విద్యుత్ మంత్రిత్వ శాఖ 'కేంద్ర ప్రసారాల విభాగాన్ని' పవర్‌గ్రిడ్ నుంచి వేరు చేసింది. ఎక్కువ పెట్టుబడులు, మరింత పోటీని ఆకర్షించడం ఈ చర్య ఉద్దేశం. వినియోగదారులకు మరింత శక్తినిచ్చేలా, 'వినియోగదారుల హక్కు' నియమాలను కూడా విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీ చేసింది.

# రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ అమలు : హరీష్ రావు..

న్యూఢిల్లీ, అక్టోబర్ 4:తెలంగాణలో ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ రెండు రాష్ట్రంలో అమలు చేస్తున్నామని?రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 26 లక్షల మందికి మాత్రమే లబ్ధి చేకూరుతుందని? ఆరోగ్య శ్రీ ద్వారా 87 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది అందుకే ఆరోగ్య శ్రీని అమలు చేస్తున్నామని ప్రకటించారు. గత మే 18 2021 నెల నుండి ఆయుష్మాన్ భారత్ ను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని? మే 18 వతేది నుంచి 1,18,247 మందికి ఆయుష్మాన్ భారత్ ద్వారా చికిత్స అందించామని వెల్లడించారు.

కరోనా, బ్లాక్ ఫంగస్ కు కార్పొరేట్ హాస్పిటల్ లకు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్ లలో వైద్యం అందించామన్నారు. వేరే రాష్ట్రాల వారికి మనం ఆరోగ్య శ్రీని డబ్బులు చెల్లించబోమని తెలిపారు. జీఎస్టీ బకాయిలు కేంద్రం నుండి సకాలంలో ఇవ్వడం లేదు. కరోనా కారణంగా జీఎస్టీ బకాయిలను దఫాలుగా 2022 వరకు ఇస్తామని కేంద్రం తెలిపిందని గుర్తు చేశారు.. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వాలని 15 ఆర్థిక సంఘం సూచించింది కానీ ఇప్పటి వరకు ఇవ్వలేదని? ప్యాకేజ్ పై నిర్మల సీతారామన్ ను అడిగితే ఇప్పటి వరకు నిర్మల సీతారామన్ స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆర్థిక మంత్రి హరీష్ రావు.

# శ్యామ్ జీ కృష్ణ వర్మ జయంతి నాడు నమస్సులు అర్పించిన ప్రధాన మంత్రి




న్యూఢిల్లీ, అక్టోబర్ 4:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శ్యామ్ జీ కృష్ణ వర్మ జయంతి నాడు ఆయన కు నమస్సు లు అర్పించారు. శ్రీ శ్యామ్ జీ కృష్ణ వర్మ గారి అస్థి భస్మాన్ని 2003 వ సంవత్సరం లో స్విట్జర్ లాండ్ నుంచి భారతదేశాని కి తిరిగి తీసుకు రావడమైంది. 2015 వ సంవత్సరం లో యుకె నుంచి ఆయన మరణానంతర పునః స్థాపన ప్రమాణ పత్రాన్ని సంపాదించడం కూడా జరిగింది అని కూడా ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చుకొన్నారు.

ప్రధాన మంత్రి తన అనేక ట్వీట్ లలో–

"మహా క్రాంతి కారి, స్వాతంత్ర్య సంగ్రామం సేనానుల లో ఒకరు అయినటువంటి శ్యామ్ జీ కృష్ణ వర్మ గారి కి ఆయన జయంతి సందర్భం లో శ్రద్ధాంజలి. దేశాన్ని బానిసత్వం బారి నుంచి విముక్తం చేయడం కోసం ఆయన తన జీవనాన్ని అంకితం చేశారు. స్వాతంత్ర్య సంగ్రామం లో ఆయన అందించిన తోడ్పాటు ను కృతజ్ఞత నిండినటువంటి దేశం ఎప్పటికీ మరచిపోజాలదు.

శ్యామ్ జీ కృష్ణ వర్మ గారి కి ఆయన జయంతి సందర్భం లో ఇదే శ్రద్ధాంజలి.

శ్యామ్ జీ కృష్ణ వర్మ గారి అస్థి భస్మాన్ని 2003 వ సంవత్సరం లో స్విట్జర్ లాండ్ నుంచి వాపసు తెచ్చే అవకాశం తో పాటు 2015 వ సంవత్సరం లో నేను యుకె యాత్ర కు వెళ్లిన సందర్భం లో ఆయన మరణానంతర రీఇన్ స్టేట్ మెంట్ సర్టిఫికెటు ను అందుకొనే అవకాశం నాకు లభించడం.. వీటి ని నేను నాకు దక్కిన ఆశీర్వాదాలు అని భావిస్తున్నాను. ఆయన సాహసాన్ని గురించి, ఆయన గొప్పదనాన్ని గురించి భారతదేశం లోని యువత తెలుసుకోవలసిన అవసరం ఉంది." అని పేర్కొన్నారు.

# అర్బన్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా ఎర్రం శ్రీలత



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 4:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా అను పురం గ్రామానికి చెందిన ఎర్రం లత అలాగే సోమవారం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా బొజ్జ భారతిని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మడుపు శ్రీదేవి నియామక పత్రాన్ని అందజేశారు . వేములవాడ అర్బన్ మండల బి సి సెల్ అధ్యక్షులు గా పిట్టల మల్లేశం నియమించారు నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ అందజేశారు

ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి ఆది శ్రీనివాస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ముడికే చంద్రశేఖర్ గారు పట్టణ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, వేములవాడ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లి కనకయ్య .సంఘు స్వామి .. చంద్రగిరి శ్రీనివాస్ మీడియా సెల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంగ పరశురాం ఎంపీటీసీ బాసర శేఖర్ జిల్లా కార్యదర్శి ఎర్రం ఆగయ్య .వనపట్ల ప్రభాకర్ జిల్లా కార్యదర్శి. అమ్ముల చంద్రయ్య. వంగల శరత్ బాబు లింగంపల్లి సింగరయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఏపీ ప్రభుత్వానికి మరో దెబ్బ.. ఎయిడెడ్ స్కూళ్లపై హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి, , అక్టోబర్ 4:ఏపీ ప్రభుత్వానికి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఎయిడెడ్ స్కూళ్లకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఆపడానికి వీల్లేదని ఏపీ హైకోర్టు తెలిపింది. ఎయిడెడ్ విద్యా సంస్థలు అన్నిటినీ ప్రభుత్వంలోకి విలీనం చేసే ప్రక్రియను వ్యతిరేకిస్తూ పలు కాలేజీల అసోసియేషన్లు హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్ ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరూప్ కుమార్ గోస్వామితో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా కీలక ఆదేశాలిచ్చింది. హైకోర్టులో కేసులు ఉన్నంత వరకూ ఎయిడెడ్ స్కూళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలిపింది. పాఠశాల విద్యాశాఖ కమిషనర్, ఆర్‌జేడీలు, డీఈవోలకు ఆదేశాలివ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 22లోపు సంబంధిత పిటిషన్లు అన్నిటికీ కౌంటర్లు దాఖలు చేయాల్సిందిగా ప్రభుత్వానికి సూచించింది. ఈనెల 28 వరకు ఎయిడెడ్ సంస్థలపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది.

# ములుగు జిల్లాలో నలుగురు నకిలీ మావోయిస్టుల అరెస్ట్

ములుగు, అక్టోబర్ 4:: జిల్లాలో మావోయిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న నలుగురు నకిలీ మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నకిలీ పిస్తోలు,40 ఇంచుల టీవీ మిక్సర్ గ్రైండర్, బైక్, కారు, మావోయిస్టు నేత దామోదర్ పేరుతో ఉన్న లేఖలు, రూ. 13, లక్షల 50 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లుజిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుటామని ఎస్పీ హెచ్చరించారు.

